

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 11, అక్టోబర్ 2025 పేజీలు - 8


# నాణ్యత ప్రమాణాల కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులతో కోరారు. శుక్రవారం ఆమె నకిరేకల్ మండలం తాటికల్, నల్గొండ మండలం అర్జాలబావిలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధా న్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులు నిబంధనల ప్రకా రం ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ తాలు, తరుగు, చెత్త, చెదారం వంటివి లేకుండా పూర్తి నాణ్యతతో తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల నిర్వహాకులకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి క్వింటా ల్కు 2389 /- రూపాయల మద్దతు ధర ప్రకటించిందని, ఈ ధరను పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు తీసు కొచ్చిన పరిశీలించి తూర్పార బట్టించి, తేమ, తాలు లేకుండా చూసు కోవాలని, నాణ్యతతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. జిల్లా సహకార అధికారి పత్యానాయక్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం తదితరులు ఉన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



యాదగిరి కొండ, మేజర్న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊంజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు. సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. వివిధ రకాల పూలతో, తులసి దళాలతో, పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు. మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

# ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ



భువనగిరి ప్రతినిధి, మేజర్న్యూస్ : మండల పరిధిలోని కేసారం గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు మధ్యన భోజనం మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం పెడుతున్నారని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు గణితంలో తప్పు లేకుండా గుణింతాలు చెప్పడంతో విద్యార్థులను అభినందించారు. అనంతరం కేసారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని, ఎన్ని నిర్మాణాల్లో ఉన్నాయని అవి ఏ దశలల్లో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు అందరూ కూడా ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, డబ్బులు తమ ఎకౌంట్లో ఎప్పటి కప్పుడు వెంటనే పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 13న గ్రీవెన్స్ డే

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర హైకోర్ట్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసినందున ఈనెల 13 (సోమవారం)న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించదల్చుకున్న వారు సోమవారం వారి దరఖాస్తులను నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సమర్పించవచ్చని ఆమె స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

### విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎస్ఎల్బిసి కాలని తెలంగాణ

# మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్కు షోకాజ్ నోటీస్

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్-ఎల్బిసి కాలనీలో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ప్రిన్సిపాల్ వేణు గోపాల్ పాఠశాల సమయంలో భోజనం కోసం బయటకు వెళ్లడం జరిగింది. అయితే నిబంధనల ప్రకారం రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వసతి గృహం ఆవరణలోనే భోజనం చేయాలని నియమం ఉన్నప్పటికీ, ఆయన దానిని ఉల్లంఘించారు. దీంతోపాటు, పాఠశాల భవనం, ఆవరణ అపరిశుభ్రమైన స్థితిలో, సరైన నిర్వహణ లేని పరిస్థితులలో ఉండటంతో పాటు, ప్రధాన పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించడంలో ప్రిన్సిపాల్ విఫలమైనట్లు కలెక్టర్ గుర్తించారు. అంతేకాక కొందరు ఉపాధ్యాయులు సైతం పాఠశాల సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా గైర్హాజరు అయినట్లు కలెక్టర్ గుర్తించారు. పై లోపాలన్నీ ప్రిన్సిపాల్ విధులలో తీవ్రమైన అలసత్వాన్ని, పర్యవేక్షణ లోపాన్ని, క్రమశిక్షణారాహిత్యాన్ని సూచిస్తున్నాయని, ఇది ప్రభుత్వ నియంత్రణలో నడిచే ఒక రెసిడెన్షియల్ సంస్థకు ఆమోదయోగ్యం కాదని పేర్కొంటూ కలెక్టర్ ప్రిన్సిపాల్కు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. షోకాజ్ నోటీస్కు(3)రోజుల్లో సరైన వివరణ ఇవ్వాలని లేదంటే క్రమ శిక్షణా చర్యలు తీసుకొంటామని కలెక్టర్ తెలిపారు.


సూర్య విలేకరులు కావలెను

నల్గొండ జిల్లాలోని డిండి, పి.ఏ.పల్లి, దేవరకొండ, కనగల్, దామరచర్ల, వేములపల్లి, మాడ్గులపల్లి త్రిపురారం.

సూర్యాపేట జిల్లాలోని చిలుకూరు, మోతె, అనంతగిరి.

విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# దశదిన కర్మకు హాజరైన పలువురు



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి తల్లి కొలను అనసూయ దశదిన కర్మకు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి శుక్రవారం హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు,ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,నాయకులు గాదే నరేందర్ రెడ్డి,చిందల సుదర్శన్ రెడ్డి, మంచాల రవికుమార్,గోరుకంటి బాలచందర్ గౌడ్,ఒగ్గు పాండు, పిట్టల అశోక్, పంజాల సతీష్ గౌడ్,జక్కి నగేష్,తలబోయిన జంగయ్య యాదవ్, సోమారం శంకర్, గుంటిపల్లి లక్ష్మీనారాయణ,బద్ద శేఖర్ రెడ్డి,నరేందర్ నాయక్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,కొంతం భాస్కర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్ ః** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొలను



సత్యమణిశ్రీనివాస్ రెడ్డి,కొలను దేవేందర్ రెడ్డి తల్లి కొలను అనసూయ దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు శుక్రవారం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్, స్థానిక డైరెక్టర్ వాటికి సంజీవరెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,మాజీ ఎంపీటీసీ గూడూరు మైపాల్ రెడ్డి,నాయకులు బండారి ఆగయ్య గౌడ్,ఎండి అక్బర్,పంజాల శ్రీనివాస్ గౌడ్, లోకదాస్ ఉప్పలయ్య,బద్దం వాసుదేవ రెడ్డి,అరిగే శ్రీధర్,దేశం విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా జన్మదిన వేడుకలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తన జన్మదినంను కేకు కట్ చేసి కేరింతలు కొడుతూ చేసుకోవడం కాకుండా తన జన్మదినాన్ని వినూత్నంగా పాఠశాలలో జరుపుకోవడం విశేషం. సెప్టెంబర్ 1 నుండి నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల పిల్లలకు అల్పాహారం అందించుటకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి పిలుపునిచ్చిన సంధర్భంగా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మోత్కూరు యశస్విని స్పందించి తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థినికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దాతలు అల్పాహారం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి అరవిందరాయుడు, రాంప్రసాద్, ఉప్పలయ్య, అశోక్, వాలంటీర్ ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై అగ్రకులాల వైఖరి మార్చుకోవాలి



మోత్కూరు, మేజర్‌న్యూస్ : బీసీ రిజర్వేషన్లపై అగ్రకులాల వైఖరి మార్చుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవసాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అగ్రకులాలు అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అసెంబ్లీలో ప్రవేశ పెట్టడమే కాకుండా,జీవో నెం 9 తీసుక వస్తే రాష్ట్రంలో కొన్ని అగ్రకులాలకు చెందిన వ్యక్తులు ఈ రిజర్వేషన్లను అడ్డుకోవడానికి హైకోర్టులో పిటిషన్లు వేసి బీసీ కులాలను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఐదు దశాబ్దాలుగా బీసీ రిజర్వేషన్ల కోసం వివిధ దశలలోగల్లీ నుంచి ఢిల్లీ దాకా అనేక ఉద్యమాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 42% రిజర్వేషన్లు కల్పిస్తుంటే బిఆర్ఎస్, బిజెపి కనుసన్నలో కొంతమంది అగ్రకులాలు చెందిన వ్యక్తులు ఈ రిజర్వేషన్ అడ్డుకోవడానికి శతవిదాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అగ్రకులాలకు చెందిన వ్యక్తులు హైకోర్టులో వేసిన పిటిషన్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనియెడల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజవర్గ ఇంచార్జి అనంతుల దేవాంజీ గౌడ్ , నియోజవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి , మండల ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు మర్రి కమల్ నాథ్, పురుగుల యాదగిరి,సూరారం రాజు, బాలెంల నరేష్, జోగు ఉప్పలయ్య గూడెపు నరేష్,ఎం లక్ష్మయ్య పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్ అమలు వారి అభివృద్ధికి దిశానిర్దేశం

**- ప్రాతినిధ్యం ప్రకారం హక్కులు ఉండ డం సహజం**

**- బిజెపి,బిఆర్ఎస్ స్పష్టమైన విధానంతో మద్దతు పలకాలి**

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్**

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు వారి అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయని గవర్నర్ వెంటనే ఆ బిల్లులను ఆమోదించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో అన్ని పార్టీలు ఆమోదించిన బిల్లుపై బయట రాజకీయాలు చేయడం తగదన్నారు. బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు స్పష్టమైన విధానంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపి ప్రజల అభిప్రాయాలను గౌరవించాలన్నారు. బీసీ కులగణణ ప్రకారం వారికి ఉన్న ప్రాతినిధ్యం ప్రకారం హక్కులు కలిగి ఉండటం సహజం అన్నారు. స్వాతంత్ర్యం అ నంతరం బీసీ కులగణన జరిపి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి స్వాగతిస్తున్నామని దానికి అన్ని అడ్డంకులు తొలిగి దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం జరగాలని చారిత్రాకాంశం లాగా మిలిగిపోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,సిపిఐ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులుయల్లావుల రాములు,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రమేష్, రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు జక్కుల రమేష్ పాల్గొన్నారు.




# కోతుల బెడద నుండి వార్డు ప్రజలను రక్షించాలి



హుజూర్‌నగర్‌టౌన్,మేజర్‌న్యూస్ః మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలని 14వ వార్డు ఇంచార్జి కోలపూడి యోహాన్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలసి వినతిపతరం అందచేశారు. ఈ సందర్భంగా యోహాన్ మాట్లాడుతూ గుంపులుగుంపులుగా కోతులు ఇండ్ల మీదకు వచ్చి ఇంట్లో ఉన్న తినుబండరాలను లాక్కెళ్తున్నాయని అన్నారు. అదే విధంగా వార్డులో పందుల,కుక్కడ బెడద గురించి కమిషనర్‌కు వివరించడం జరిగిందన్నారు. స్పందించిన కమిషనర్ సానుకూలంగా సమస్యను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు నమోదు,నవీన్,కేతవరపు రాము, రమేష్, సాయిరాం,రమేష్ పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా బిసి ఉద్యమం

## బిసి 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేంత వరకు పోరాడుతాం

### అగ్రవర్ణాల పిటిషన్లు బిసిల వ్యతిరేక చర్యగా భావిస్తున్నాం



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః రాష్ట్రంలో బిసి 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేంత వరకు పోరాడుతామని బిసి సంఘాల నాయకులు తెలిపారు. బిసి రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టేను నిరసిస్తూ గురువారం తిరుమలగిరి మండ కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలోని మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, బిసి నాయకులు మరియు సామాజిక ఉద్యమ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ బిల్లును అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపి ఆ బిల్లును గవర్నర్‌కు పంపి రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లు అమలయ్యే విధంగా చూడాలని ఆ బిల్లును కేంద్రానికి పంపితే కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లుపై పార్లమెంట్‌లో చర్చించకుండా నిర్లక్ష్యం చేయవద్దు అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఎంతో ఒత్తిడి తెచ్చిన ఏ మాత్రం కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకవచ్చి గవర్నర్‌కు పంపడం జరిగిందన్నారు. బిసిల రిజర్వేషన్లు వచ్చే సరికి అగ్రవర్ణాలకు చెందినటువంటి కొందరు కోర్టులో పిటిషన్ వేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా పంఘాలను బిసి కుల సంఘాలతో అఖిలపక్షాలను ఏర్పాటు చేయాలని ఆ జీవో అమలు కావాలంటే రాష్ట్రంలో ఉన్నటువంటి బిజెపి పార్టీ ప్రజాప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షులు గర్నర్ దగ్గర వెళ్లి బిల్లుపై చర్చించి బిల్లు ఆమోదం అయ్యే విధంగా చూడాలని కోరారు. ఇప్పుడు చేస్తున్న నిరసన ఆరంభం మాత్రమే భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఉద్యమం చేసి 42 శాతం రిర్వేషన్లు అమలయ్యే దాక పార్టీలను జెండాలను పక్కకు పెట్టి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు నరేష్, మాజీ ఎంపిపి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్మినేని సతీష్‌కుమార్, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంప్రభు, మాజీ కౌన్సిలర్లు బత్తుల శ్రీను, రాముగౌడ్, హనుమంతు యాదవ్, ప్రవీణ్, నరసింహారావు, యాదగిరి, దానయ్య, యాదగిరి, సోమనారాయణ, మురళి, సోమన్న, భిక్షం, వెంకన్న, రాంమూర్తి, సుధాకర్, బ్రహ్మం, యాదగిరి, రమేష్, వెంకన్న, మల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలు



తిరుమలగిరి సాగర్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణాసంచాలు కాల్చి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్, బిక్ష నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చవ్వ నాసర్ రెడ్డి, నాగెండ్ల వెంకటరెడ్డి, కోటిరెడ్డి, నందా నాయక్, వనమాలు, ఆంజనేయులు, ఎల్లయ్య, గోపి, నాగరాజు, రవి ,జీవన్, రామంజి, మహేష్, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రముఖులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సిద్ధిపేట జిల్లా, చిన్న కోడూరు మండలం గంగాపూర్ గ్రామంలో రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ వీరి తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య మరణించగా వీరి నివాసానికి వెళ్లి వీరి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అధికారులకు విదేశీ పర్యటన అవసరమా..?



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఇటీవల యాదగిరిగుట్ట దేవస్థానం చెందినటువంటి ఉద్యోగులు, అర్చకులు రెండు దఫాలుగా విదేశాలకు స్వామి వారి కళ్యాణం నిమిత్తం వెళ్లడం జరిగింది. ఇక్కడ పరిపాలన గాలికి వదిలేసి డిఇఓ, ఏఈఓ స్థాయి ఉన్నటువంటి అధికారులు కూడా సుమారు 40 రోజులు విదేశాలకు వెళ్లడం వలన ఇక్కడ పరిపాలన కుంటుపడింది. మరొక డిఇఓ దేవస్థానంలో ఉన్న కూడా ఏఈఓకు దేవస్థాన బాధ్యతలు అప్పచెప్పడం వెనుక అంతర్యమేమిటో..? రాష్ట్రంలో ఏ దేవాలయం ఉద్యోగస్తులు కూడా విదేశాలకు వెళ్ళలేదు మరి మన దేవస్థానం నుండి ఉద్యోగస్తులు, అర్చకులు ఎందుకు విదేశాలకు వెళ్తున్నారు. దీని వెనుక ఆంతర్యం ఏమిటో తెలియజేయాలి. అలాగే అక్కడ వచ్చినటువంటి ఆదాయం, వ్యయాల మీద శ్వేత పత్రం విడుదల చేయాలి. ప్రతిరోజు దేవస్థానం యొక్క ఆదాయం రాత్రి చెప్తున్నట్టుగానే వీళ్ళు విదేశాలు నుండి వచ్చినటువంటి ఆదాయ వివరాలు బహిరంగపరచాలి. ఇలా స్వార్థం కోసం, వీళ్ల విహారయాత్రకు వెళ్తున్నారా లేక అక్కడే ఏమన్నా ఆదాయం వస్తుందా దీనిపైన తక్షణం సంబంధిత దేవాదాయ కమిషన్, ఈఓ స్పందించాలని పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ డిమాండ్ చేయడం జరిగింది.

# అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మాణం

## – ధాన్యం లోడ్‌లో వెళ్తున్న డిసిఎం వాహనం బోల్తా



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలోని వాగుపై గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.66 లక్షల వ్యయంతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు అధికారులు నిర్లక్ష్యంతో పూర్తి కాకపోవడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గతంలో స్కూల్ బస్సు దిగబడటమే కాక ధాన్యం లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ వాగులో పడి ధాన్యం పూర్తిగా తడిపోవడం జరిగిందని, కాగా శుక్రవారం బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తికాకపోవడం వలన రోడ్డు పక్క నుండి ధాన్యం లోడ్‌తో వస్తున్న డిసిఎం వ్యాన్ బోల్తా పడటంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా అతడిని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

# బిసి వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



## తాటికొండ సీతయ్య

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జడ్పీటిసి, సర్పంచ్ ఎన్నికల్లో బిసి వర్గాలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి శాసన సభ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించి అధికారంలోకి వచ్చిన అనంతరం తా వర్గాలను మోసం చేసే నాటకంలో భాగంగా జీవో నెంబర్-9 తెచ్చి ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పించి కోర్టులో రిట్ వేసిన వాళ్లతో కనీసం మాట్లాడి పిటిషన్ విత్ డ్రా చేయించాలనే ప్రయత్నం ఏ మాత్రం ప్రభుత్వం వైపు నుండి చేయకపోను ప్రతిపక్ష పార్టీలను బదానామ్ చేసి పబ్బం గడుపుకుందామనే ప్రయత్నం చేసి కోర్టులో స్టే వచ్చే విధంగా చేయడం జరిగింది. ఇంతకాలం వివిధ కారణాలతో ఎన్నికలు వాయిదా వేస్తూ వచ్చిన ప్రభుత్వం మరోసారి బిసి వర్గాలను మోసం చేస్తూ ఎన్నికల వాయిదాకు ప్రభుత్వం పాల్పడింది. జీవో నెంబర్ 9 వల్ల రిజర్వేషన్ సాధ్యం కాదని పార్లమెంట్‌లో 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా ప్రజలను ఎన్ని రోజులు మభ్య పెడతారని అసెంబ్లీలో బిల్లుపై చేర్చ సందర్భంగా కెటిఆర్ స్పష్టంగా నిలదీయడం జరిగింది. చివరికి అదే జరిగింది. ఆరు గ్యారెంటీలా పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ పేరుతో బిసి వర్గాలను మోసం చేసింది. ఇలాంటి మోసకారి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని ఏ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తగిన శాస్తి చేయడానికి ప్రజలు సిద్దంగా ఉండాలని అన్నారు.

# ఉమ్మడి నల్లగోండ జిల్లా మల్కంబ్ క్రీడ రాష్ట్రస్థాయి జిల్లా జట్ల ఎంపికలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ 69వ మల్కంబ్ ఉమ్మడి నల్లగోండ రాష్ట్రస్థాయి జిల్లా జట్ల ఎంపికలు స్థానిక త్రినిటి పాఠశాలలో ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి ఆనగంటి లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ పోటిలకు ముఖ్య అతిథిగా మండల విద్యార్థికారి ఎలికట్టే గురువారావు, తెలంగాణ రాష్ట్ర పీఈటీ అసోసియేషన్ క్యాదర్శి కె దశరథరెడ్డి హజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు.



విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక ఉత్తేజం, పెంచడంలో క్రీడలు ఎంతో దోహద పడుతాయని అన్నారు. అండర్ 14,17,19 విభాగాలకు ఎంపికలో రాష్ట్రస్థాయి మల్కంబ్ పోటీలు చౌటుప్పల మండలంలో నవంబర్ మాసంలో త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాల భాగస్వామ్యం ఉంటుందని ఎస్జీఎఫ్ జిల్లా కార్యద ర్శి దశరథ రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ రాష్ట్ర కార్యద ర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్, ప్రిన్సిపల్ కేవిబి కృష్ణారావు, డాక్టర్ ఉజ్జిని మంజుల, పాఠశాలల వ్యాయామ శిక్షకులు శోభ, బిక్కు నాయక్, గోపాల్, కిరణ్,వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గోన్నారు.

# పట్టణ పరిధిలో ఆర్టీసి బస్సులు పరిమిత వేగంతో నడపాలి

## డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, యండి. సలీం



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ఆర్టీసి బస్సులు పట్టణ పరిధిలో వేగంగా నడపడం వలన 40 రోజుల కాల వ్యవధిలో 14 రోడ్డు ప్రమాదాలు జరిగాయని నలుగురు ప్రాణాలు కోల్పోయారని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యండి. సలీం అన్నారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో డివైఎఫ్ఐ భువనగిరి పట్టణ కమిటి ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతు ఆర్టీసిలో ప్రైవేట్ వారికి అవకాశం కల్పించడం వలన నైపుణ్యం లేని డ్రైవర్లు బస్సులు నడుపుతున్నారని పట్టణ పరిధిలో వేగంగ బస్సులు నడుపుతు, సెల్ పోన్ డ్రైవింగ్ చేస్తున్నారని, అన్నారు. అధికారులు దృష్టి సారించి ఇలా వేగంగ నడిపే వారి లైసెన్స్ రద్దు చేయాలని అలాగే రాత్రి తొమ్మిది దాటితే బస్సులు జిల్లా కేంద్రం బస్టాండ్ కి రాకుండ బైపాస్ నుండి వెలుతున్నాయని అన్నారు. అనేక సమస్యలకు నిలయంగ మారిన ఆర్టీసీని అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు షేక్ రియాజ్, యండి. సాజిద్, దయ్యాల నవీన్, హరీష్, నేహాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సీఐ రమేష్ పుట్టినరోజు సందర్భంగా

# శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంధాలయ చైర్మన్



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ సిఐ రమేష్ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థలో చైర్మన్ ఎండి అవేస్ చిస్తి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి జిల్లా గ్రంధాలయ సంస్థకు సంబంధించిన శాంతి భద్రతల సమస్యను గ్రంథాలయ సంస్థ పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్ర మాలు జరగకుండ చర్యలు తీసుకోవాలని సిఐతో ప్రత్యేక సమావేశం నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ మాట్లాడుతూ పట్టణ సీఐ రమేష్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమని, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిసర ప్రాంతాలను పునరుద్ధరించడం నూతనంగా తయారు చేయడం పట్టణ ప్రజల ఫిర్యాదులు సమస్యలపై వెంటనే స్పందించడం అభినందనీయమని సీఐ పుట్టినరోజు సందర్భంగా భువనగిరి పట్టణ ప్రజల పక్షాన గ్రంధాలయ చైర్మన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షు లు దర్గాయి హరిప్రసాద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి మజహర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, గుర్రాల శ్రీనివాస్, ఎండి లయక్ అహ్మద్, ఎండి సలావుద్దీన్, తాడూరి నరసింహ, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్, పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు, హీరేకార్ రమేష్, కేకేఆర్ యువసేన అధ్యక్షులు వస్తుపుల సాయి, వడిచర్ల శరత్ యాదవ్, జాలిగం శివ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూధాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పావిరాల మహేందర్ లత యాదవ్, బలరాం యాదవ్, దయాకర్ యాదవ్, శ్రీను యాదవ్, బందారపు రాజశేఖర్ గౌడ్, కందాల వంశీ తదితరులు ఉన్నారు. వీరికి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, నాయకులు టింగిలీకార్ వెంకటేష్, ఉడుతల సాయిరాం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఇటీవల కురిసిన అకాల వర్షాలతో మండల వ్యాప్తంగా పత్తి చేను సుమారు 300 ఎకరాలకు ఎర్ర గుమ్మడి వ్యాపించడంతో వ్యవసాయ అధికారులు సంబంధిత శాస్త్రవేత్తల దృష్టికి తీసుకెళ్లారు. మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. వేణుగోపాల్ ఆధ్వర్యంలో కెవికె కంప సాగర్ నుండి శాస్త్రవేత్తలు మండలంలో పర్యటించారు. కొండూరు, యరగండ్లపల్లి, తిరుగండ్లపల్లి గ్రామాలలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పత్తి పంటలను పరిశీలించారు. ఎర్రగుమ్మడి సోకిన పత్తిని పరిశీలించి శాంపుల్ కోసం కొంత సేకరించారు. అక్కడున్న రైతులకు తగు సూచనలు చేశారు. సందేహాలను నివృత్తి చేసుకోవడం కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని వారు ఈ సందర్భంగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ ఎన్.లింగయ్య, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.చంద్రశేఖర్, ప్లాంట్ పెథాలజిస్ట్ డాక్టర్ వి. దివ్యరాణి, మండల వ్యవసాయ అధికారి ఏం.సహస్, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగ స్వాతి, శ్రీలత రైతులు పాల్గొనడం జరిగింది.

## స్థానిక సంస్థ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

### – సిపిఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సిపిఎం అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం పార్టీ సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి బండారు నరసింహ అధ్యక్షతన వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాష బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల శ్రీను, పర్ని ధర్మారెడ్డి, బాండ్లపల్లి స్వామి, తూర్పునూరి మల్లేశం, దయ, జంగయ్య, అంజిరెడ్డి, రాములు త దితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలు పోషకాహారం ఎక్కువగా తీసుకోవాలి




బీబీనగర్, మేజర్‌న్యూస్ ః గర్భిణీలు,బాలింతలు పోషక విలువ కలిగిన ఆహారం ఎక్కువగా తీసుకోవాలని సిడిపిఓ శైలజ సూచించారు. గురువారం పోషణమాసం సందర్భంగా మండలంలోని వెంకిర్యాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రానికి శైలజ హజరై పోషకాహారం ఎలా తీసుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించే బాధ్యత అంగన్వాడీ సిబ్బందిపై ఉందని తెలిపారు.బాలింతలు,గర్భిణీలు ఆహారం తీసుకునే విషయంలో పటిష్టంగా ఉండాలని సూచించారు.ఎక్కువగా పోషక విలువలు కలిగిన ఆహారం అంటే ధాన్యాలు,పప్పులు,కురగాయలు,ఆకుకూరలు,పండ్లు,పాలు,మాసం తదితర పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం వలన బిడ్డ ఆరోగ్యం మెరుగు పరుస్తుందని అన్నారు.అదేవిధంగా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత,అంగన్వాడీ టీచర్లు పద్మ,అరుణ, జ్యోతిలక్ష్మి, తిరుమల, తల్లులు,పిల్లలు,ఆయాలు,పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం



హుజూర్‌నగర్ రూరల్,మేజర్‌న్యూస్ః స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం స్థానిక బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లపై బీసీలకు జరిగిన అన్యాయంపై బీసీల సత్తా ఏమిటో చూపించాల్సిన సమయం ఆసన్నమైందనినారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైకోర్టు స్టేపై స్పందన తరువాత బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని తెలిపారు. నాలుగు రోజులుగా ట్రయల్ నడస్తున్నప్పుడు మొదటిరోజే కాకుండా అనేక వాదనలు విన్నాక స్టే ఇవ్వడం బాధాకర మన్నారు. ఇటువంటి సమయంలో అన్ని పార్టీలు బీసీలకు మద్దతుగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు,రాయల వెంకటేశ్వర్లు,రావినూతల ఇందిర,యరగాని గురుస్వామి,కాల్వ వెంకటేశ్వరరావు,బండి నాగేశ్వర రావు,కర్నె కృష్ణ,శెట్టి శ్రీనివాస్,సంగిశెట్టి వెంకటే శ్వర్లు,కంబాల సీతమ్మ, కొత్తూరి బ్రహ్మాచారి, చిలకరాజు చిన్నసైదులు,గొట్టె ఆంజనేయులు, చిలకరాజు పెద్ద సైదులు,కాల్వ పెద్దవెంకటే శ్వర రావు,షేక్ సైదా పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్‌గా రాజశేఖర్ నియామకం పట్ల సన్మానం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మండలం పరిధిలోని లింగగిరి గ్రామానికి చెందిన విద్యావేత్త డా.బెల్లకొండ రాజశేఖర్ ఇటీవల యోగి వేమన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్‌గా నియామకం కావడం పట్ల శుక్రవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం పెనుగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజశేఖర్ కష్టపడి సాధించిన ఈ విజయం యువతకు ప్రేరణ ఇస్తుందని, విద్యారంగంలో ఆయన కృషి ప్రశంసనీయమైనదని అన్నారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ నా విజయంలో



నాకు తోడ్పడిన ఉపాధ్యాయులకు,కుటుంబ సభ్యులు,సహచరులకు గౌరవం అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థుల అభివృద్ధికి కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ధనలక్ష్మి,ఎం.డి నాజీమా, ఇందిరాల జ్యోతి,చందు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలంతా ఏకతాటి పై నిలిచి తమసత్తా చాటాలి



మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని, ఇప్పటికైనా బీసీలంతా ఏకతాటిపై నిలిచి తమ సత్తా చాటాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షురాలు ఆలేటి నవ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైకోర్టు స్టేపై స్పందన తరువాత బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని తెలిపారు. ఇటువంటి సమయంలో అన్ని పార్టీలు బీసీలకు మద్దతుగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో లంకమల సీతమ్మ,తమ్మిశెట్టి వెంకమ్మ,పోలగాని శివ, లంకమల్ల కామేశ్వరమ్మ, గోపిశెట్టి లక్ష్మమ్మ, వేముల అన్నమ్మ, పసుపులేటి లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు ఆపడం అప్రజాస్వామికం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః బీజెపి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆపడటం అప్రజాస్వామికమని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తాళ్లమల్కాపురం గ్రామంలో సిపిఎం పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ ఉద్దేశంతోనే బీసీ బిల్లు అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో అసెంబ్లీలో చర్చి పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని అన్నారు. అసెంబ్లీ ఆమోదంతోనే బిల్లును గవర్నర్ కు పంపారని, అక్కడ బిల్లు ఆమోదం పొందకుండా కేంద్ర ప్రభుత్వం కావాలని కాలయాపన చేస్తున్నారని అన్నారు. నూటికి 85 శాతం బీసీలు ఉంటే 42 శాతం ఉండకూడదనే సాకుతో ఇలాంటి కుట్రలు చేస్తున్నారని అన్నారు. రాబోవు రోజుల్లో బిజెపికి ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధులు లేక గ్రామాలు అస్తవ్యస్థంగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.